# రేసుకోర్సు - రెండు లక్షలు

—సౌరభ

"రామానుజం! రామానుజం!

అబ్బబ్బ ఎక్కడ తగలడ్డావురా? కామాక్షమ్మ రెండో కొడుకు కోసం కేకలేస్తూ బయటికి వచ్చింది.

వాడు ఆ పరిసరాల్లో ఉన్నట్లు ఎక్కడా కనిపించలేదు "ప్రొద్దుననంగా పోయాడు! పీడు ఆ తండ్రిలాగా ఒళ్ళి బడుద్దాయి అయేలా ఉన్నాడు చూస్తే. ఒకటే తిరుగుడు— ఒకటే ఆటలు, ఇంట్లో అసరా అన్నది లేకుండా పోతోంది భగవంతుడా!" తనలో తను అనుకుంటూ మళ్ళీ వంటింట్లోకి అడుగు పెట్టింది.

ఇవతల వరండాలో పత్రిక చదువుకుంటున్న కూతురు నిర్మల నుద్దేశించి "ఒసే నిర్మలా! నువ్వైనా వెళ్ళి వాణ్ణి పిల్చుకు రావమ్మా!" అంది వంటింట్లోంచే.

నిర్మల తమ్ముణ్ని వెతికి తీసుకురావటానికి బయలుదేరింది.

వాడికోసం ఆమె యిప్పుడు ప్రతి యిల్లు వెదకాల్సిందే వాడు ఖబుర్లలో పడితే విసుగు విరామం లేకుండా గంటలు గంటలు సిహార్విహారాలు లేకుండా ఉండిపోతాడు.

ఎట్టకేలకు నిర్మల రామానుజాన్ని వెదికి తీసుకొచ్చింది.

రామానుజాన్ని అంత విసుగతోను ఏమీ అనకుండా చేతికి సంచి యిచ్చి బజారు పంపటానికి డబ్బులకోసం పప్పు డబ్బులు వెదకటం మొదలెట్టింది—

అన్నిట్లోనూ సగం ఖర్చయిపోయిన సామాగ్రే చేతికి అందిందితప్ప డబ్బాలు మాత్రం కనిపించలేదు. డబ్బాలు మారుతున్నకొద్దీ ఆవిడలో చికాకు కోపం కలగసాగాయి.

ఆవిడకి చేతిలో మిగిలిన డబ్బులు ఎక్కడ వీలయితే అక్కడ భర్త కంట పడకుండా అవసరాలకి తీసి వాడుతూ ఉంటుంది. చివరికి దేవుని గూట్లోని డబ్బులుకూడా మాయమయ్యాయి.

ఆవిడకి భర్తమీద కోపం తారాస్థాయి నందుకుంది. "నగలు, నత్రు వెండిసొమ్ముల్నా, చివరికి ఇత్తడిసామాను కూడా, అమ్మి ఆ రేసులకి తగలేసిన సొమ్ము చాలక ఇప్పుడు ఇదికూడా మొదలెట్టాగన్నమాట" అంతకన్నా ఇంకేమి అసలేకపోయింది.

ఉస్సూరుమంటూ క్రింద కూర్చుండిపోయింది. రామానుజం ఖాళీ సంచీ చేతితో పట్టుకు నిల్చుని తల్లికి డబ్బులు కనిపించక పోయినందుకు లోలోన సంబరపడి పోతూ. బజారుకు వెళ్ళే అవసరం తప్పిందికదా అని ఆలోచించసాగాడు.

* *

కరుణానిధి జేబులోని అయిదు రూపాయ నోటు మరొక్కసారి తడమి చూసుకుని, చెప్పుల్లోకి కాళ్ళుదూర్చి ఒక్కసారి యింట్లోకి తొంగిచూసి రోడ్డుమీద చకచకా నడవటం మొదలెట్టాడు.

అతని మనసు రేసు గుర్రంలా ఉత్సాహంతో ఉరకలు వేస్తోంది.

అయిదు రూపాయలు తడుముకున్నప్పుడల్లా ఒక్కొక్క రేసుగుర్రం కళ్ళ ముందు అగుపించి ఆహ్వానించినట్లుగా ఉంది,

అడుగులు గబగబా పడుతున్నాయి. ఆలోచనలు గబగబా తట్టుతున్నాయి.

"అబ్బ! ఎన్నిరోజులయింది తను రేసు కోర్సులికి వెళ్ళక దాదాపు మూన్నెల్లు కావొస్తోంది. అసలు తను ఏనాడైనా ఇన్ని రోజులు ఉండగలిగాడా? అది ఆ భగవంతుడికే తెలియాలి" అనుకున్నాడు దూరంగా కనిపిస్తున్న రేసు గ్రౌండ్సును చూస్తూ.

"ఈమధ్య డబ్బుదొరకటం గగనమై కూర్చుంది. కామాక్షి ఉంటే తను ఎప్పుడు అడుగుతే, అప్పుడు, ఇప్పుడు అనకుండా కామధేనువులా ఇచ్చేది. చివరికి అప్పుతెచ్చి ఇచ్చిన రోజులు కూడా ఉన్నాయి. తెచ్చినవారి సొమ్ము తీర్చటం అలా ఉంచి వాళ్ళదగ్గరికే మళ్ళీ మళ్ళీ పరుగెత్తాల్సి వచ్చేది. అది మాత్రం ఎన్నాళ్ళని తనకోసం తెస్తుంది?" అయినా అసలు కామాక్షీనా ఈ అలవాటుని మొదట్లో మాన్పించితే బాగుండేది"

"కామాక్షి కాపరానికి వచ్చి ఇరవయేళ్ళు నిండాయికానీ తను ఏనాడు దాని ముద్దూ మురిపాలు తీర్చలేదు. ప్రతి ఇల్లాలికి కోరికలుంటాయన్న జ్ఞానం తనకి లేకుండాపోయింది.

ఒక కుట్టుమిషను వాయిదాల తీర్చుకునేట్టు తెచ్చి పెట్టమంది దాంతో కుటుంబభారంతనుకూడా మోయొచ్చు అని దాని ఉద్దేశ్యం అయ్యుంటుంది.

కానీ, తను నెట్టిపడేసి "దూరంలో ఉంటేనే మోజే పిచ్చిదానా! తీరా అది నీచేతుల్లోకి వచ్చాక రెండురోజులు త్రొక్కి ఆ తరువాత దాని ముఖం చూడవు "అన్నాడు".

"కామాక్షీ కుటుంబాన్ని ఎంతపైకి తీసుకురావాలని ప్రయత్నం చేసిందో! తను తన కుటుంబాన్ని అంత నవ్వుల పాలు చేశాడు."

"పెద్దకూతురు కలుపు మొక్కలా పెరిగి పోతోంది. పెళ్ళిలేదు పేరంటం లేదు. అసలు తను దానిపెళ్ళి విషయం ఆలోచించలేదు.

ఎదిగే ఆడపిల్లల్ని ఇంట్లో కట్టెసి ఇళ్ళు, మిద్దెలు కట్టినవారున్నారు.

ఆస్తులమీద ఆశ వదులుకుని పిల్లల పెళ్ళిళ్ళుచేసి సంతృప్తి పడిన వారూ ఉన్నారు,

తను పై రెండింటిలో ఏ రకానికి చెందడు వచ్చిన డబ్బు వచ్చినట్లుగా రేసులకి ఎగబోసి తను ఆర్థికంగా పెరగలేకపోయాడు."

రేసుకోర్సు మరింత దగ్గరయింది.

"ఇప్పుడు తను తెచ్చిన అయిదు రూపాయలు కామాక్షీ ఏ అవసరానికి దాచుకుందో! ఇంటిదగ్గర ఎంత బాధ పడుతుందో?

పోనీ తను ఈవేళ రేసులకి వెళ్ళకుండా ఉంటే? ఏముందీ! అయిదు రూపాయలు దక్కుతాయి.

రేసుకోర్సులకి వెళితే! వస్తే అయిదు లక్షలు రావచ్చు ఈవాళ్ల తనకెందుకో అంతా డబ్బుమయంగా కనిపిస్తోంది"

ప్రతిసారి కరుణానిధి రేసులకి వచ్చినప్పుడు ఇదేవిధంగా ఆలోచించటం పరిపాటి.

* * *

కామాక్షమ్మ ఆలోచిస్తూ కూర్చుని భర్త మీద కసినంతా కన్నీళ్ల ద్వారా వెళ్ళగ్రక్కుతోంది అంతకన్నా ఆవిడ చేయకలిగిందీ లేదు.

ఒక్కసారి ఆవిడకి మెరుపు లాంటి ఆలోచన తట్టింది, గబగబా లేచి క్యాలెండర్లోకి తొంగిచూసి తృప్తిగా నవ్వుకుంది.

కామాక్షమ్మకి లాటరీ టిక్కెట్లు కొనటంఅంటే మహాశరదా.

ఆవిడ కూడా దానికై బాగానె డబ్బు ఖర్చు చేసింది.

"ఈ మధ్యనె తను ఒక లాటరీ టిక్కట్టు కొన్నది దాని డ్రా తేది నిన్న నే దాని ఫలితాలు ఈ వేళ పేపర్లో వస్తాయి" అనుకుని పక్కింట్లోంచి పేపరు తెప్పించి నిర్మల చేత జాగృత్తగా వెదికించింది.

కామాక్షమ్మ కొన్న టిక్కెట్టు నంబరు నిర్మల వెతికి పట్టుకోవడం దాని ద్వారా రెండు లక్షల రూపాయాలు బహుమతి వచ్చిందని, అప్పుడే జాగ్రత్తగా తల్లి, అక్కని చూస్తున్న రామానుజాన్ని నలుపుకుని ముగ్గరికి తెలిసి సంతోషపడికోవటం లాంటి పనులు ఒక్క నిమిషంలో జరగకపోయినా, వాళ్ళకి అలా అనిపించింది.

ఇంతలో కరుణానిధి తలుపు దగ్గర ప్రత్యక్షమయ్యాడు లోలోన కామాక్షి ఎంతగా కోప్పడుతోందో అని భయపడిపోతూనే.

"ఏమండీ! మనకి లాట్రిలో రెండు లక్షలు వచ్చినయ్యండి" అని కామాక్షమ్మ చెప్పగానే, తను, వింటున్నది, ప్రస్తుతం నిల్చుందితన ఇంట్లో అన్న అనుమానం వచ్చి కదలక ఉండిపోయాడు. అతని జేబు డబ్బుతో బరువుగా క్రిందికి దిగినట్లు అనిపించసాగింది. ఎన్ని తిట్లు తినాలో అని భయపడిపోయినందుకు మంచి శుభవార్త విన్న కరుణానిధి. కన్నుముందు రేసు గుర్రాలు పరుగెత్తసాగాయి.

★


## చుక్కాని పాఠకులకు శుభవార్త

ప్రఖ్యాత గణితశాస్త్ర జ్యోతిష్కులు శ్రీ కె. అనంతపాడిత్తాయగారు చుక్కాని పత్రిక ద్వారా భూత, భవిష్యత్, వర్తమాన ప్రశ్నలకు సమాధానము లీయగలరని తెలియచేయుటకు సంతసించుచున్నాము.

ఏదైన ఒక ప్రశ్నకు సమాధానము లీయగలరు.

ప్రశ్న పంపువారు 1 నుండి 108 లోపల ఒక సంఖ్య వేసి కావలసిన ప్రశ్నను ఒక రూపాయి పోస్టేజి స్టాంపు, స్వంత చిరునామాగల కవరు జతపరచి ఈ క్రింది చిరునామాకు పంపవలెను

**శ్రీ కె. అనంత పాడిత్తాయగారు**

చుక్కాని
సుల్తాన్ బజార్,
హైదరాబాదు.